# నిర్వహణము

మేము ఆస్ట్రేలియాలో నివసిస్తున్న కాలంలో, మార్చబడిన కుటుంబంవారు కొద్దికాలం నమ్మకంగా ఉన్నారు, కాని వెకేషన్ బైబిలు స్కూలు అనంతరం, వారు ఆరాధనకు రావడం మానివేశారు. ఎందుకు రావడంలేదని మేము వారిని అడిగినప్పుడు, "మేము మొదట మీతో ఆరాధించడానికి వచ్చినప్పుడు, దేవుని సేవించడానికి పూనుకున్న ఒక చిన్న క్రైస్తవ ముఠా అనే మేము తలంచాం. అయితే విబియస్ వద్ద, సాహిత్యంతోను, క్లాసులతోను, టీచర్స్‌తోను, కార్యక్రమంతోను, ప్రతిదానితోను ఆర్గనైజ్ చేయబడిన వారైనట్టు మేము గ్రహించాం. అలాటి వారైయున్నట్టు మేము ఎదురుచూడలేదు" అని వారన్నారు.

ఆర్గనైజ్‌డ్‌గా ఉండడంలో లేఖన విరుద్ధం ఏమీలేదు. సృష్టియొక్క రికార్డు ఆర్గనైజేషన్ను గూర్చి మాట్లాడుతుంది: దేవుడు ఆరు దినాలను ఉపయోగించుకున్నారు. ప్రతి దినపు సృష్టి ముందుగా సృజింపబడిన దానిమీద నిలిచియున్నవై, దాని తరువాత వచ్చే దానికి నడిపించింది. ఇతర బైబిలు ఉదాహరణలను మనము చూస్తాం. ఇశ్రాయేలీయులు సీనాయినుండి వాగ్దాన భూమికి నడిపించబడడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, ప్రయాణం కొరకు ఎలా ఆర్గనైజ్ చేయబడాలో వారు వివరంగా బోధింపబడ్డారు (సంఖ్యా. 1-10; అపొ. 6:1-6ను కూడా చూడు).

క్రమబద్ధమైన ప్లానింగ్‌ను దేవుడు ఉపయోగించుకున్నందున, దాని లక్ష్యసాధనలో తన పనిని ఆర్గనైజ్ చేయకుండ పోయినయెడల, ఒక సమస్యనుండి మరొక సమస్యకు సంఘం నడుస్తూ తొట్రు పడడం ఆయనకు యిష్టంలేకుండ పోవచ్చు. లక్ష్యసాధనకు ఆర్గనైజ్ చేయబడడం మేనేజ్‌మెంట్ యొక్క పనియైయున్నది. సంఘనాయకులు పెద్దలతోకూడ, సంఘపరిచర్యలలో ఆయాకార్యాలు అప్పగింపబడిన యితరులకును మేనేజ్‌మేంట్ నైపుణ్యతలు అవసరం. పెద్దలయోగ్యతలలో క్రమం అనేదానిపై నొక్కిచెప్పబడినట్టు మొదటి తిమోతి 3:4-5 చేర్చుతోంది. "సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునైయుండ వలెను. (ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?)."

ప్లానింగ్, ఆర్గనైజింగ్, ఆడ్మినిస్ట్రేటింగ్ మరియు ఎవాల్యుఏటింగ్ అనే నాలుగు నైపుణ్యతలను ఈ పాఠం చర్చిస్తుంది.

## ప్లానింగ్

సంఘముయొక్క లక్ష్యాలను నిర్ణయించిన తరువాత – లక్ష్యసాధనకు ఆరంభించక ముందుగా – సంఘనాయకులు సంఘకార్యక్రమాన్ని గూర్చి వివరాలతోకూడిన ప్లాన్సు వేయాలి.

వ్యాపారం చాల ముందుగా ప్లాను చేస్తుంది; అలాటప్పుడు, ప్రభువు పనియందు, అంటే, "లోకంలో బహు గొప్పపనియందు" నిమఘ్నులైనవారు, దాని భవిషత్తును గూర్చి ప్లాను వేయనవసరంలేదా? ప్లాను లేకుండ స్థానిక సంఘాన్ని నడిపించడం అనేది పటాన్ని చూడకుండ ప్రయాణాన్ని ఆరంభించినట్టిది లేదా వెళ్లవలసిన స్థలానికి చేరడానికి ఏది అవసరమో ఎరుగకుండ బయలుదేరడం లాటిది. దీనికి బైబిలు ఉదాహరణలు ఉపయోగించాలంటే, కావలసినంత సామాగ్రిలేకుండ గోపురాన్ని కట్టమొదలు పెట్టినదాని వంటిది, లేక జయించడానికి చాలినంతమంది సైనికులు లేకుండ యుద్ధానికి వెళ్లిన రాజులాంటిది (లూకా 14:28–32).

### లక్ష్యాలను సాధించడానికి

ప్లాను చేయడంలో పనికలిగి వారు సంఘంయొక్క లక్ష్యాలను మనస్సులో ఉంచుకోవాలి. ఏదిప్లాన్ చేసినా సంఘంయొక్క లక్ష్యాలను సాధించడానికి తోడ్పడేవైయుండాలి.

వాస్తవంగా, లక్ష్యాలను నిలుపుకొనడం, ప్లాన్ చేయడం అనేవాటి మధ్య సన్నిహిత సంబంధం ఉండాలి మరి ప్రత్యేకంగా, యాక్షన్ సెట్టింగ్ లేదా లక్ష్యాలను సులభం చేయడానికి ప్లానింగ్‌కు మధ్య సన్నిహిత సంబంధం ఉండాలి. ఈ రెండు ఏవిధంగా వేరుగా ఉంటాయంటే దేనినిబట్టి లక్ష్యసాధన జరిగింపబడుతుందో, దానిని నిర్దిష్టమైన వివరాలతో రూపొందించడం ప్లానింగు చేస్తుంటుంది. ఉదాహరణకు సంఘానికి వచ్చిన "ప్రతి విజిటర్‌ను దర్శించాలనే" నిర్ణయం చేయబడిందంటే, అది "యాక్షన్ లక్ష్యంగా" మారుతుంది. దాన్నిఎలా సాధించాలి? "విజిటర్స్ యొక్క పేర్లు సేకరించి, వారిని దర్శించే సమయాలను ఎలా ఏర్పాటు చేసికోవాలి?"; "దర్శించేది ఎవరు?"; "అది ఎప్పుడు జరగాలి?" అనే ప్రశ్నలు ప్లానింగ్‌లోనికి రావాలి.

### స్థానిక సంఘం యొక్క నిర్దిష్టమైన అవసరతలు తీర్చబడడానికి

ఒక ప్రత్యేకమైన స్థానిక సంఘానికి సంబంధించి, ప్లానింగ్‌లో లీలలు, మేలులు, సమస్యలు, ఏకైక సదవకాశాలు లెక్కింపబడతాయి. ఆ ప్లానులు తమకు సరిపడతాయో లేదో ఆలోచన చేయకుండగనే, యితర స్థలాలలో ఫలభరితంగా ఉన్న ప్రోగ్రాములను స్థానిక సంఘనాయకులు తరచుగా కాపీచేస్తారు. ఉదాహరణకు, ఆమెరికాకు వెలుపటనున్న సంఘనాయకులు, యు.ఎస్.లో ఉపయోగించిన అనేక ప్రోగ్రాములు మార్పు చేయకుండ యితర దేశాలలో పనికిరావని గుర్తించాలి.

### ఫలితాలను ఎదురు చూడడానికి

ప్లానింగ్ యొక్క ఫలితాలను సంఘనాయకులు ఎదురు చూడ గలిగియుండాలి. ప్లాన్సు చాలవరకు తడబడుతూ కష్టంగా నడుస్తాయి, అవి చేయతలపెట్టినవి చేయలేక పోవడం

వలనకాదుగాని, తలంచిన ఫలితాలకు ప్రతికూలమైన ఫలితాలను యివ్వడంవలన కూడా అలా జరుగుతుంది. వారు చేసే ప్లాన్సుకు రాగల ఏ ఫలితాలనైనా సంఘనాయకులు ముందుగానే చూడగలిగినట్లయితే, మంచిని పెంచి, చెడ్డ పరిణామాలను తొలిగించడానికి వారు కృషిచేయవచ్చు.

## ఆర్గనైజ్ పొందికచేయు

ప్లాన్సు చేసిన తరువాత, ఆ ప్లాన్సును అమలు చేయడానికి అవసరమైన నిర్వహణను ఏర్పాటు చేయవలసి వస్తుంది.

### "సూక్ష్మంగా ఉంచడం" అనే రూల్

పనిని నాయకులు పొందికచేసిన తరువాత, "సూక్ష్మంగా ఉంచాలనే" రూలును వారు జ్ఞాపకం ఉంచుకోవాలి: సంఘంలో ఎంత చిన్న నిర్వహణ ఉండడం అంత మంచిది. అంతకు పూర్వమే సంతృప్తికరంగా అది ఉండియున్నట్లయితే, దాని జోలికి పోవద్దు. ఏదైనా జరుగనప్పుడు, లేక జరిగినా సంతృప్తికరంగా లేనప్పుడు, ఆపని సరిగా పొందిక చేయబడవలసియుందని అపొ. 6 నుండి మనం నిర్ణయానికి వస్తాం.

### "సరిగా చేయడం" అనే రూల్

స్థానిక సంఘం యొక్క లక్ష్యాలను సాధించడంలో పొందిక చేయబడిన ప్రోగ్రాం అవసరమైయున్నట్లయితే, ఉదాహరణకు: దర్శించడం అనే ప్రోగ్రాం అనుకుందాం, "అది చేయతగిందయితే, సరిగా చేయాలి" అనే రూలు అమలులోనికి వస్తుంది.

*నాయకులు ముందుగా ప్లాను వేస్తూ, సిద్ధపాటులో నిమఘ్నులై యుండాలి.* ప్రోగ్రామును గూర్చి ఆలోచించడానికిని దానిని అమలులో పెట్టడానికిని మధ్య చాల సమయం తీసికోవలసియుంటుంది జాగ్రత్తగా ప్లాన్ చేయడానికిని, సిద్ధపాటుకును సమయం కావాలి. ఏ సంఘటనతో ఏ తేదీకి ఆయా విషయాలు పూర్తికావాలో లెక్కించేలా ఒక కాల నిర్ణయపట్టీ సిద్ధం చేయడం జ్ఞానయుక్తంగా ఉంటుంది. ఉదాహరణకు, సంఘం సువార్తకూటాన్ని ఏర్పాటు చేయాలనుకున్నట్లయితే, ప్రసంగించే వానిని, తేదీలను ఒక సంవత్సరం ముందుగానే నిర్ణయించుకోవచ్చు. దాని అభివృద్ధికొరకు మూడు మాసాలు ముందుగా కార్యకలాపాలు ప్రారంభించవచ్చు. ఒక నెలకు ముందుగా ప్రత్యేకమైన ప్రార్థనలు, దర్శించడం, ఎడ్వెర్టైజ్ చేయడం మొదలు పెట్టవచ్చు. కాల నిర్ణయ పట్టీలో ప్రతి పనికొరకు ఎవరు నిర్ణయించబడ్డారో వారి పేర్లు సహితం చేర్చవచ్చు.

*ప్రోగ్రాం ఏదైనప్పటికి, అది విజయవంతంగా ఉండాలంటే అభివృద్ధి చేయబడాలి, పదిమందికి ఎరుక చేయబడాలి, ఎడ్వెర్టైజ్ చేయబడాలి.* సంఘ సభ్యులను అందులో దించడానికి చేసే కృషిని అభివృద్ధిచేయడమనే దాన్ని సూచిస్తుంది. పొందిక చేయబడిన ప్రోగ్రాములు పబ్లిక్ ప్రకటనల ద్వారాను, ప్రత్యేక ప్రసంగాలు, పాఠాల ద్వారాను, చర్చ్ బులెటన్స్, సైన్స్‌బోర్డ్స్, లెటర్స్, వగైరాల ద్వారాను అభివృద్ధిచేయవచ్చు. మనకు యిష్టమున్నా లేకపోయినా,

అభివృద్ధి చేయడమనేది అత్యవసరం.

పబ్లిసిటీ ప్రోగ్రాం స్థానిక సాధన అంటే వార్తాపత్రికలు, రేడియో, టెలివిజన్ వగైరాలద్వారా చేయవచ్చు. తరచుగా, వార్తల సాధన జనులను గూర్చి సంఘ కార్యక్రమాలలో రానున్నవాటిని గూర్చి ప్రచురించడానికి సంసిద్ధంగా ఉంటుంది. సమయము, తలాంతులుగల వారిలో ఒకరు పత్రికలకు సమాచారాన్ని సిద్ధం చేసి అందించగలరు.

ఎడ్వెర్‌టైజింగ్ సంఘ కార్యక్రమాలను జనులకు తెలపడానికి డబ్బు ఖర్చుచేసి, ఆ కార్యక్రమాల ద్వారా మేలు పొందేలా వారిని ప్రోత్సహించడానికి ఉద్దేశింపబడుతుంది. పోను పోను, "ఫలభరితమైన ఎడ్వెర్‌టైజ్‌మెంట్ ఖర్చు కాదు; అది ముదుపులనిస్తుందని" సంఘ నాయకులు గమనించాలి.

*తగినంతగా చేసినపొందికను అనుగ్రహించవలసిన బాధ్యత నాయకులకు ఉంది.* ఆర్గనైజేషన్ ఎంతవరకు అవసరమౌతుందో వారు మొదటిగా నిర్ణయించాలి. ఎవరు సూపర్‌వైజ్ చేస్తారో అనేదానికి మించి పెద్దలు యింకా ఎక్కువగా తీర్మానించనవసరం ఉండదు. అంతకుమించి కావాలనుకుంటే, ప్రోగ్రాం ఫలభరితంగా ఉండేలా చూడడానికి ఆర్గనైజేషన్ అవసరం కావచ్చు. ఇతర విషయాలతో పాటు, ప్రోగ్రాముకు ఇన్‌చార్జిగా ఉన్న వ్యక్తి ఈ క్రింది కార్యాలను చేయవలసి వస్తుంది; ప్రోగ్రాం ఏమి నెరవేర్చడానికి లేక సాధించడానికి ఉద్దేశింప బడిందో దానికి సంబంధించిన మేలైన, ఫలభరితమైన పద్ధతులను అతడు వెదకవచ్చు. ప్రోగ్రాంలో సహాయపడేవారిని గూర్చి వారికి తర్ఫీదు నివ్వవచ్చు. స్టాఫ్ మీటింగ్స్‌కు సమయాలను నిర్ణయించవచ్చు. ప్రోగ్రాం ఆరంభించకముందే, అది విజయవంతమౌతుందో లేదో దాని ముగింపు ఎలా ఉండబోతుందో అంచనా వేయడానికి ప్రయాసపడవచ్చు.

*మించిన సమర్థతకు ప్రయాసపడేలా క్రైస్తవులందరు ప్రోత్సహింపబడాలి.* అది శ్రేష్ఠమైనదిగా దిద్దబడేలా ఆ పనికి నియమించబడిన పెద్దలు జాగ్రత్త తీసికోవాలి. సువార్త కూటానికి స్థానిక సంఘం సిద్ధపడుతుందంటే, సాధ్యమైనంత మంచి స్థితిలో తమ బిల్డింగును వారు పెట్టుకోవాలి, సాధ్యమైనంత శ్రేష్ఠమైన ప్రసంగాలను, పాటలు పాడడాన్ని కలిగియుండాలి, వారు చేయగలిగినంత శ్రేష్ఠమైన ఎడ్వెర్‌టైజింగును కొనాలి. శ్రేష్ఠతను ఎవరైనా అభినందిస్తారు. ఒక వేళ అతి ప్రాముఖ్యమైనది, తన ప్రజలు తనకు బలులను అర్పించిన దినాల్లో దేవుడు ఎల్లప్పుడు "శ్రేష్ఠమైనదానినే" కోరుకున్నాడు సంఘంకొరకు మనం చేసే పని అతి "శ్రేష్ఠమైనదై" యుండనవసరం లేదా?

*కార్యనిర్వాహకులు అంతాన్ని ముందుగా చూడగలరు.* ప్రోగ్రాములు బలహీనమైనవై చనిపోయేవిగా ఉండే అవకాశమున్న సంగతిని ప్రోగ్రాముకు ఇన్‌చార్జ్‌గా ఉన్నవారు విస్మరింపకూడదు. ఒక ప్రయాసను స్థానిక సంఘం ఇష్టంలేక కొనసాగించలేదనుకో, దానికి ఫలితం పరాజయము, నిరాశగా భావించడమే అవుతుంది.

ఇందుకు మేలైన మార్గం ఏదైనా ఉందా? నాయకులకు సహాయపడే రెండు సలహాలు యిక్కడ ఉన్నాయి: (1) కొనసాగేదికాకుండ ప్రోగ్రామును తాత్కాలికమైయిందిగా రూపించి దాని అంతం కొరకు ప్లానుచేయడం. (2) ఏ ప్రోగ్రాం కూడా పవిత్రమయింది కాదని జ్ఞాపకం ఉంచుకోవాలి. మానవ "ప్రోగ్రాములు" దైవ లేఖనాలకు సమానంగా ఎంచ కూడదు. ఒక ఐడియా పని చేయకపోతే, స్థానిక సంఘం దాన్ని వదలుకొని, పరాజయము నిరాశ అనే

భావం లేకుండగనే మరో ఐడియాను ట్రై చేయవచ్చు. సాధారణంగా, మాటి మాటికి తమ ప్రోగ్రాములు మార్చుకునేలా ఎదురు చూడబడవచ్చు మానుకోవచ్చు, చేర్చవచ్చు, మార్పుచేసికోవచ్చు.

## పాలన చేయు

ప్రభువు సంఘంలో పని ప్లాన్‌చేసి ఆర్గనైజ్ చేయబడిందంటే, అది జరిగేలా ఎవరో ఒకరు శ్రద్ధ వహించాలి. దీనినే ప్రోగ్రామును "పాలన చేయడం" అని అంటారు.

ప్రోగ్రామును పాలన చేసే పనిని యితరులకు అప్పగించి, ప్రాముఖ్యమైన విషయాలవంటి ప్రార్థన, వాక్య పరిచర్య అనే కార్యక్రమాలలో పెద్దలు నిమఘ్నులై ఆత్మలను కాపుచేసే పనిలో పెద్దలు కొనసాగవచ్చు. ఏదియెలాగున్నా కొన్నిసార్లు పెద్దలు ప్రత్యేకమైన తలాంతులు, పాల్గొనునభిలాషలు కలిగియుండవచ్చు ఉదాహరణకు, బైబిలు స్కూలు విషయంలోగాని, మిషన్స్ లేదా ప్రీచింగ్ మరియు టీచింగ్‌లోగాని (1 తిమోతి 5:17), లేదా కట్టడం కట్టే సామర్థ్యానికి సంబంధించిగాని నిపుణులైయుండవచ్చు. అట్టి సందర్భంలో వారే ఆ ప్రత్యేకమైన ప్రోగ్రాముకు ఎన్నిక చేయబడడం సహజమౌతుంది. ఈ సందర్భాలలో, ఆ ప్రత్యేకమైన పనిని పెద్దయే డైరెక్టు చేయవచ్చు, అది తాను పెద్దయై యున్నందున కాక, దేవుడు తనకు ప్రసాదించిన సామర్థ్యాన్ని బట్టియే అలా జరిగించవచ్చు.

## పని అప్పగించడంలోని విలువ

సాధారణంగా, సంఘాన్ని నడిపించేవారు ఆయా ప్రోగ్రాములకు సంబంధించిన బాధ్యతలను సభ్యులకు అప్పగించుతూ ఉండాలి. వివరాలతో ముంచి వేయబడకుండేలా నాయకులను ఈ పని అప్పగింత చేస్తుంది. అలా దేవుడు తమకు అప్పగించిన బాధ్యతలను జరిగించడంలో నిమఘ్నులైయుండవచ్చు. ఉదయం నుండి సాయంకాలం వరకు జనులకు తీర్పు తీర్చడంలో తన అల్లుడైన మోషే మునిగియున్నట్టు యిత్రో చూచినప్పుడు, అతడు యిలా అన్నాడు: "నీవు చేయుచున్న పని మంచిది కాదు: నీవును నీతో నున్న ఈ ప్రజలును నలిగిపోవుదురు; ఈ పని మిక్కిలి భారము, అది నీవు ఒక్కడవే చేయ జాలవు" (నిర్గమ. 18:17, 18). ఆ పనిలో సహాయపడేలా యితరులను నియమించునట్లు అతడు సలహా యిచ్చాడు, అంటే, తీర్పుతీర్చడంలో కొంత పనిని యితరులకు అప్పగించుమని అతడు సలహా యిచ్చాడు (అపొ. 6:3, 4ను కూడా చూడు). ఏ పరిచర్యలు వారికి తగినవో వాటిని జరిగించేలా అటు సభ్యులు యిటు నాయకులు కూడా పంచుకునేలా పని అప్పగింత సహాయ పడుతుంది. అది బాగుగా చేయబడినప్పుడు, పని అప్పగింతవలన ఎక్కువ పని జరుగుతుంది, అంతేగాక అది సంతృప్తికరంగా జరుగుతుంది. పని అప్పగింతవలన అనేకసార్లు సమస్యలు పరిష్కారమౌతాయి.

## పని అప్పగింతకు "రూల్స్"

పని అప్పగింతయొక్క విలువను భద్రపరచునట్టు, సంఘనాయకులు ఈ గైడ్‌లైన్సును

అనుసరించుతూ ఉండాలి.

*సరియైన పనులను తగిన వారికి అప్పగించేలా జ్ఞానయుక్తంగా జతచేయాలి.* నిపుణులైన ప్రజలను ఏర్పరచుకోవాలి. ప్రత్యేకమైన పనులను అందులో నిపుణులైన వారికి అప్పగించాలి. పైగా అతి ప్రాముఖ్యమైనదేమంటే, తమకు అప్పగింపబడిన పనులను నమ్మకంగా చేయగలిగిన, *నిష్కాపట్యంగల ప్రజలు, యథార్థవంతులైన ప్రజలు; కష్టపడి పని చేయగల ప్రజలు,* అన్నిటికంటేమించి, ఆత్మ సంబంధులైన ప్రజలకు పనులనప్పగించాలి. క్రీస్తుకు సమర్పించుకోలేని వారికి దాని అప్పగించేలా సంఘం యొక్క నాయకత్వపు ఏ స్థితియైనా అంత లోక సంబంధ మైనదైయుండదు.

*పనిని ముగించడానికి అవసరమైన తర్ఫీదును ప్రసాదించాలి.* ఆ ప్రత్యేకమైన ఏరియాలో ముందుగనే తర్ఫీదైనవారికో లేక తలాంతు ఉన్నవారికో, లేక ఆ పనిని జరిగించగల గుప్తమైయున్న శక్తిగల వారికో అప్పగించడానికి తగిన ప్రజలను నియమించడం సెలెక్టు చేసికొనడంలో ఒక భాగమై యుంటుంది. ఇంతకు మునుపే వారికి కొంత ట్రెయినింగ్ ఉన్నా, ఎక్కువ తర్ఫీదును పొందడానికి వారిని ప్రోత్సహించి సహాయం చేయాలి. ఉదాహరణకు, యూత్ లీడర్స్‌కు, బైబిలు స్కూలు టీచర్స్‌కు, కౌన్సిలింగ్ చేయడంలో టేలెంట్ ఉన్న యితర క్రైస్తవులకు ఎక్కువ తర్ఫీదు యివ్వడానికి సంఘం ఖర్చు భరించేలా ఏర్పాటు చేయవచ్చు.

సంఘం యొక్క పనిని జరిగించడంలో సంఘనాయకులు (అవసరమైనవారు కాకుండ) అవసరంలేని వారివలె తమ లక్ష్యాన్ని నిలుపుకోవాలి. పౌలు తిమోతికి యిచ్చిన హెచ్చరికలు ప్రతివిధమైన పనివారికి వర్తిస్తాయి! “నీవు నావలన వినిన సంగతులను యితరులకు బోధింప సామర్థ్యముగల మనుష్యులకు అప్పగించుము” (2 తిమోతి 2:2; RSV). “కౌన్సిలింగ్ గురించి బైబిలు స్కూలును నడిపించడం గూర్చి టీచింగ్ గూర్చి సంఘపు ధనాన్ని దాచే విషయంలోను నమ్మకమైన మనుష్యులకు అప్పగించినట్లయితే, అవి వాటిని జరిగించడం మాత్రమే కాకుండ, అలా చేయడానికి వారు యితరులకు బోధిస్తారు.” ఈ పంథాను అనుసరించుతూ సంఘం వర్ధిల్లుతుంది.

*తేటైన ప్రమాణాలను, చాలినంత డబ్బును, తగిన అధికారాన్ని యిమ్ము.* ఇతరులకు అప్పగించే పనిని నిర్వచించు. పని ఎవరికైతే అప్పగింపబడుతుందో వారికి కావలసిన డబ్బును, తగిన “అధికారాన్ని” ఆ ప్రోగ్రాం నిర్వహించేలా అప్పగించాలి. గ్రహింపదగిన హద్దుల్లో, ఎవరికి పని అప్పగింపబడిందో, అతనికి ఆ పనికి సంబంధించిన నిర్ణయాలు తీసికొనడానికి గాను, మెటీరియల్స్ కొనడానికి, మరియు, సాధారణంగా, తన సామర్థ్యం కొలది చేయ డానికిగాను బాధ్యతలతో పాటు హక్కులు యివ్వాలి. కేవలం బాధ్యతే అధికారం లేనిదైతే విఫలమౌతుంది.

*పైవిచారణను ప్రసాదించు.* అనేక సంఘటనలలో, ఎవరైనా యిష్టపడనీ, పనియొక్క ప్రోగ్రామును సూపర్‌వైజ్ చేయడం సంఘ నాయకులుగా పెద్దలు – వారు పెద్దలే అయ్యుంటే, “పైవిచారణ చేసేవారిని పర్యావేక్షించే” బాధ్యత కలిగియుంటారు. పనిని అప్పగించడమంటే, ఎవరికో ఒక పనిని అప్పగించి దానిని గూర్చిన అక్కర తిరిగి ఎన్నడు లేకుండడం కాదు. కాని, పనిని అప్పగించిన తరువాత ఏమి జరుగుతుందో ఎంతవరకు వచ్చిందో దాని విషయం సమాచారాన్ని పొందుతూ ఉండాలి. సూపర్‌వైజ్ చేసేవారికి అనేక విధాలుగా సహాయపడడానికి

సిద్ధంగా ఉండాలి: ఉదాహరణకు ప్రోత్సాహంలో, ఉపదేశంలో లేక దిద్దడంలో! దేన్ని అడిగినా, తన ప్రశ్నలకు జవాబిస్తున్నట్టు తన ఉత్సాహాన్ని రేకెత్తించుతున్నట్టు, తన విశ్వాసాన్ని పెంచుతున్నట్టు, తన నమ్మికను పునరుత్థరించుతున్నట్టు సమాధానముండాలి. పై విచారణ చేసేవానితో అనుసరించే వైఖరి, తిరిగి అతడు యితరులతో అనుసరించే వైఖరికి మాదిరిగా ఉండాలి.

జవాబుదారీ తనాన్నికోరు. ఎక్కడ బాధ్యత అప్పగించబడిందో, అక్కడ జవాబుదారీతనం అవసరమైయుంటుంది. ప్రోగ్రాంకు యిన్‌చార్జిగా పెట్టబడినవారు, ఆ పనిని చేశావా లేదా, చేస్తే ఎంతవరకు చేశారు అనే జవాబుదారీ తనాన్ని వారు సంఘం పట్ల కలిగి యుండాలి. పనిని ఎవరు అంగీకరిస్తారో, వారు తమకు అప్పగింపబడిన పని విషయములో లెక్క చెప్పవలసినవారై యున్నట్టు గ్రహించాలి. కొనసాగించే పర్యావేక్షణ ఈ జవాబుదారీ తనాన్ని జ్ఞప్తి చేసేదై యుండాలి.

## విలువ కట్టడం

సంఘంలో సంఘ ప్రోగ్రాముల యొక్క విలువను నాయకులు లెక్కించవలసిన అవసరముంది. ఎదురుచూచిన ప్రమాణాల మేరకు ఒక ప్రోగ్రాం రానప్పుడు, అలా ఎందుకు రాలేదో కనుక్కోవలసియుంటుంది. సమస్యను స్థాపించవచ్చా? ఈ పరిస్థితిలో ఈ పద్ధతి కేవలం పని చేయనిదా? మార్పులేని వర్తమానం క్రైస్తవులకు ఉన్నా, ఉపయోగించే పద్ధతులు మార్పునకు లోనైనవేనని జ్ఞానంగల నాయకులకు తెలుసు. ఒక సమయంలో పని చేసింది మరో సమయంలో పని చేయకపోవచ్చు. సంఘం తన పనిని జరిగించడంలో పద్ధతులను ఎప్పుడు మార్చుతూ ఉండాలో నాయకులు నేర్చుకోవాలి.

## ముగింపు

సంఘపు పని యొక్క మేనేజ్‌మెంటు ఎలా మదింపువేయబడుతుంది? ఒక విధంగా, ఫలితాలను బట్టి ఒక వ్యాపారం యొక్క మేనేజ్‌మెంట్ ఎలా మదింపు వేయబడుతుందో అలాగే యిదికూడా మదింపు వేయబడాలి. “అడుగు భాగాన ఉన్నదేమి? మనం లాభం పొందామా?” అని వ్యాపారం తన మేనేజర్స్‌ను అడుగుతుంది. అలాగైనట్టయితే, మేనేజ్‌మెంట్ మంచిది. లేనట్లయితే మేనేజ్‌మెంట్ చెడ్డది.

సూపర్‌వైజ్ చేసేవారిని సంఘం యిలా ప్రశ్నించాలి: “ప్రజలు రక్షింపబడ్డారా? రక్షింపబడినవారు క్షేమాభివృద్ధి పొందారా? దేవుడు ఘనపరచబడి మహిమ పొందారా?” మరోవిధంగా దాని భావమేమంటే ప్రతి ఆత్మయు ప్రశస్తమైనది గనుక, సంఘం అడుగవలసిందేమంటే: “దెబ్బీ మార్పుపొంది, శరీరంలో ఆమె యొక ముఖ్యమైన అవయవమైయుందా?”; “ఒక సంవత్సరం క్రింద ఉన్నప్పటికంటే టామ్ యిప్పుడు నమ్మకమైన క్రైస్తవుడయ్యాడా?”; “సూ నేడు ప్రభువుకు సన్నిహితంగా ఉండేలా ఆమె సమస్యను పరిష్కరింపబడడంలో మనం ఆమెకు సహాయపడ్డామా?” అనేవి.

ఇన్ చార్జిగా ఉన్నవారు సంఘం యొక్క పని ఫలభరితంగా జరగాలని మాత్రమే

అక్కరగలిగి యుండడం కాదు. తమతో పనిచేసే వారిని గూర్చి కూడా వారు ఏ పనిలో నిమఘ్నులైయున్నారో అది ఆత్మ సంబంధమైన వృద్ధికి అవకాశమైయున్నట్టు వారు చూడగలిగి యుండాలి. ఉదాహరణకు, ఆకలిగా ఉన్న వారికి ఆహారమివ్వడం అనే ప్రోగ్రాం, కేవలం వారి కడుపులను భోజనంతో నింపడం మాత్రమేగాక, ఆ సాధనను క్రీస్తులా ఉండడానికి వారు సద్వినియోగం చేసికోవలసియుంటుంది. ప్రోగ్రాం లీడర్ "స్లేవ్ డ్రైవర్" అయ్యున్నట్టయితే, లేక అతడు తన జతపనివారిని చిన్న చూపు చూచేవాడైతే, ప్రోగ్రాం సంఘానికి సహాయపడేదై యున్న దానికంటే, అది ఎక్కువ అంతరాయం కలిగించేదైయుంటుంది.

సంఘ ప్రోగ్రాముకు సూపర్‌వైజ్ చేసే ఏ నాయకుడైనా, అతడు బైబిలు స్కూలు టీచర్‌గా పని చేసినా, లేక చర్చిబిల్డింగ్ క్లీన్ చేసేవాడైనా, సంఘం యొక్క అంతిమ గమ్యాన్ని మనస్సులో ఉంచుకొనేవాడైయుండాలి. ఆయన యొద్దకు ఆకర్షించడానికి బదులు, అనవసరంగా ఒకనికి అభ్యంతరం కలుగజేసి తనతోటి సహోదరుని క్రీస్తు ప్రభువునుండి తొలివేసేవాడు తన పనిని విజయవంతంగా మేనేజ్ చేయడంలేదు.

ఒక వ్యక్తి సముచితంగా యిలా అన్నాడని "కలవరపడి వ్యాకులత చెందడంతో నీకు ముడతలు కలిగినప్పుడు, నీ విశ్వాసం పైకెత్తబడడానికి అది తగిన సమయం."